ong-5_ong-5.qxd 6/29/2026 11:08 PM Page 1



## ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహా సభ మహిళా గౌరవ అధ్యక్షురాలుగా శిద్దా లక్ష్మీపద్మావతి నియామకం

**ఒంగోలు కలెక్టరేట్,ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ మహిళా గౌరవ అధ్యక్షురాలుగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సతీమణి లక్ష్మీపద్మావతిగా నియమితులు అయ్యారు. ఈ మేరకు మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య సోమవారం మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు నివాసంలో లక్ష్మీపద్మావతికి నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఇల్లూరి లక్ష్మయ్య మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం బలోపేతం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్య మహిళాల సంఘటితం నిమిత్తం లక్ష్మీపద్మావతికి రాష్ట్ర మహిళా గౌరవ అధ్యక్షురాలుగా నియమించినట్లు తెలిపారు. అనంతరం లక్ష్మీపద్మావతి మాట్లాడుతూ ఆర్యవైశ్య మహిళా గౌరవ అధ్యక్షురాలుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ శిద్దా రాఘవరావు వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ దేవకి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య మహాసభ బిల్డింగ్ కమిటీ ఛైర్మన్, వాసవి సత్ర సముదాయాల ఆర్బిటేటర్ పెనుగొండ సుబ్బరాయుడు, వాసవి సత్ర సముదాయాల మెంబర్ దర్శి వాసు పాల్గొన్నారు. అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు దేవకీ వెంకటేశ్వర్లు, పెనుగొండ సుబ్బారాయుడు, ఇల్లూరి లక్ష్మయ్య,దర్శి వాసులకు శాలువతో సత్కారించారు.

### డా.శిద్దాను ఘనంగా సన్మానించిన దేవకి,లక్ష్మయ్య,పెనుగొండ



మాజీ మంత్రి శిద్దా రాఘవరావుకి అమెరికన్ యూనివర్సిటీ డాక్టరేట్ ఇచ్చిన సందర్భంగా డా.శిద్దా రాఘవరావుని వారి నివాసంలో పలువురు ఆర్యవైశ్య నాయకులు కలసి శుభాకాంక్షలు తెలియచేసి శాలువాతో సత్కరించారు. శిద్దా సన్మానించిన వారిలో అల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ దేవకి వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య, ఆర్యవైశ్య మహాసభ బిల్డింగ్ కమిటీ ఛైర్మన్, వాసవి సత్ర సముదాయాల ఆర్బిటేటర్ పెనుగొండ సుబ్బరాయుడు, వాసవి సత్ర సముదాయాల సభ్యులు దర్శి వాసు, అద్దంకి నియోజకవర్గ ఆర్యవైశ్య నాయకులు. అద్దంకి నియోజకవర్గం కొరిశపాడు, జె.పంగులూరు, సంతమాగులూరు, మార్టూరు ఆర్యవైశ్య సంఘం నాయకులు బయిసాన కోదండ రామ ప్రసాద్, కనమర్లపూడి శివశేషారావు, కొల్లిపర రామ సుబ్బయ్య, కొలిశెట్టి మస్తాన్‌రావు, కె గౌతమ్ ప్రసాద్, కోళ్ల పూడి వెంకట బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులకు వేగవంతమైన పరిష్కారం: ఎస్పీ ఆదేశాలు

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**



జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ప్రజల నుంచి మొత్తం 85 ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఆయన స్వయంగా ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని, చట్టపరిధిలో సత్వర పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు అప్పగించి, వెంటనే విచారణ ప్రారంభించి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సివిల్, భూ, ఆర్థిక వివాదాలు, అత్తింటి వేధింపులు, ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసాలు, చీటింగ్, వ్యక్తిగత తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా నమోదయ్యాయి. కార్యక్రమంలో ఒంగోలు డీఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, చీమకుర్తి సీఐ డి. ప్రసాద్, అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు, కందుకూరు సీఐ అన్వర్ బాషా, ప్యానెల్ అడ్వొకేట్ బి. బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు జనార్ధన్ రావు, యాస్మిన్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై అప్రమత్తంగా ఉండాలి: దామచర్ల

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ఒంగోలు నియోజకవర్గంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతతో నిర్వహించాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు పిలుపునిచ్చారు. సోమవారం ఒంగోలు నగరంలోని గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇంచార్జిలు, డివిజన్ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు తప్పనిసరిగా ఓటరు జాబితాలో నమోదై ఉండేలా క్షేత్రస్థాయిలో నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరు నమోదుకు ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలని, పేర్లు లేకపోయిన వారు వెంటనే దరఖాస్తు చేసుకునేలా మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. మృతుల పేర్లు, డబుల్ ఎంట్రీలు, బోగస్ ఓటర్ల వివరాలు గుర్తిస్తే సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. జూలై 14వ తేదీలోపు ప్రత్యేక సవరణ ప్రక్రియ పూర్తికానున్నందున ప్రతి డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని, ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఎంసీ ఛైర్మన్ వెంకట్రావు, నగర పార్టీ అధ్యక్షుడు బందారు మదన్, క్లస్టర్ ఇంచార్జిలు, డివిజన్ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు: జేసీ

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజలు సమర్పించే ప్రతి అర్జీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వాటిని నిర్ణీత గడువులోపు నాణ్యతతో పరిష్కరించేలా అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆమె జిల్లా రెవెన్యూ అధికారి మాధురి, ఎస్‌డీసీ శాంతి లక్ష్మి, డీపీఓ వెంకటేశ్వరరావుతో కలిసి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యలను ఓపికగా విని, వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీలను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలించి, అర్జీదారులు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని తెలిపారు. ఒకసారి పరిష్కరించిన అర్జీలు తిరిగి రీఓపెన్ అయ్యే పరిస్థితి లేకుండా నాణ్యతతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఆలస్యం లేదా నిర్లక్ష్యానికి తావు లేకుండా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం 268 వినతులు అందగా, రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయం, సంక్షేమం, విద్య, పౌరసరఫరాలు, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను స్వీకరించారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జాయింట్ కలెక్టర్ అధికారులకు సూచించారు.

## యువకుని ఆత్మహత్య

**చీమకుర్తి, జూన్ 29, ప్రభాతవార్త**



చీమకుర్తి పట్టణం లోని నెహ్రూ నగర్‌లో నివాసం ఉంటున్న నూకల రాము( 27) ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు సంవత్సరాలు అను అతనికి సుమారు మూడున్నర సంవత్సరాల క్రితం అనూష అను అమ్మాయి తో ప్రేమ వివాహం జరిగి, కొన్ని నెలలకే ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చిన కారణముగా, రాము భార్య అనూష అప్పటి నుండి తన పుట్టినిల్లు వద్ద ఉంటూ ఉండగా అది మనస్సులో పెట్టుకున్న రాము మద్యానికి బానిసై, ప్రతి రోజు విపరీతముగా త్రాగుతూ తన అమ్మమ్మ అయిన పరాల ఓబులమ్మ వద్ద ఉంటూ జీవితం మీద విరక్తి చెంది ఆదివారం రాత్రి తన అమ్మమ్మను బయటకి పంపి ఇంటి లోపల గడియ పెట్టుకునట్లు, మరుసటి రోజు రాము అమ్మమ్మ అయిన ఓబులమ్మ రాముని ఎంత పిలిచినా పలకక పోవటరో పక్కింటి వారి సహాయంతో వెనుక కిటికీ తలుపుల ద్వారా చూడగా రాము చీరతో ఫ్యానుకి ఉరివేసుకుని వ్రేలాడుతూ ఉండగా, గడ్డపారతో తలుపు గడియ పగుల కొట్టి చూడగా అప్పటికే, రాము చనిపోయినట్లుగా రాము అమ్మ అయిన నాగేశ్వరమ్మ అను ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# ప్రకాశం వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

## మంత్రి స్వామిని కలిసిన జిల్లా పంచాయతీ అధికారి

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



జిల్లా నూతన జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ)గా బాధ్యతలు స్వీకరించిన అనుపమ తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి స్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో పంచా యతీరాజ్ శాఖ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామీణ మౌలిక వసతుల మెరుగుదల, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, గ్రామ పంచాయతీల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, రాబోయే అభివృద్ధి ప్రణాళికలపై మంత్రితో సవివరంగా చర్చించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా శాఖ పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని డీపీఓ అనుపమ ఈ సందర్భంగా మంత్రికి తెలిపారు.

## సీఎం చంద్రన్న చిత్రపటానికి క్షీరాభిషేకం..

- గూడూరుకి గుడి కడతాం.. - నిత్య కృషివలుడు గూడూరుకి కృతజ్ఞతలు
- ఎరిక్షన్ బాబుకు అడుగడుగునా పులవర్షం
- నిర్వాసితుల కౌగిలిలో తడిసి ముద్దైన ఎరిక్షన్ బాబు



**మార్కాపురం, ప్రభాతవార్త**

శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ నిర్వాసితల మూడు దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కోసం గత ప్రభుత్వాల చుట్టూ తిరిగినప్పటికీ ఫలితం లభించలేదు. 2024 లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు ఒకవైపు వెలుగొండ నీరు ఇచ్చేందుకు సరే వేగంగా పనులు చేపట్టి మరోవైపు నిర్వాసితుల పెండింగ్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వారి ఖాతాలో జమ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. రెండు సంవత్సరాలుగా కూటమి ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సాధించి పూర్తి చేయాలన్న సంకల్పంతో చరవేగంగా పావులు కదుపుతుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం వెలుగొండ ప్రాజెక్టు టెండలను సందర్శించి పనులను పరిశీలించి నిర్వాసితులకు పెద్ద భరోసా ఇచ్చారు. పెండింగులో ఉన్న ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ 905 కోట్ల గాను 300 కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నామని సోమవారమే వారి ఖాతాల్లో జమ అవుతాయని చెప్పిన 48 గంటల్లోనే హామీని నెరవేర్చడంతో నిర్వాసిత గ్రామాల్లో సంబరాలు హురందుకున్నాయి. నియోజకవర్గ ఇన్చార్జిన్ ఎరిక్షన్ బాబు నేతృత్వంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని లోయ గ్రామాలలో సోమవారం సంబరాలు చేసుకున్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తూ థాంక్యూ సీఎం సార్ అంటూ నినదించారు. నియోజకవర్గ ఇన్చార్జి ఎడిక్షన్ బాబుకు సోమవారం పూలవర్షంతో గ్రామ పోలిమేర నుంచి ఆహ్వానించారు. పెద్ద ఎత్తున నిర్వాసితులు సుంకేసుల్లో జరిగిన కార్యక్రమంలో నిర్వాసితులు పెద్ద ఎత్తున హాజరై అభిమానాన్ని చాటుకున్నారు. ఎరిక్షన్ బాబుకు రుణం తీర్చుకోలేమంటూ వేదికపై నుంచే నేతలు ఆనందం వ్యక్తం చేశారు. దృశ్యాలవాలతో ఎరిక్షన్ బాబును సత్కరించి సంబరాలు చేసుకున్నారు. ఒకే రోజు 300 కోట్ల రూపాయలు వారి ఖాతాలో జమ కావడం ఆనందంగా ఉందని వెలుగొండ ప్రాజెక్టు నీరు ఇచ్చి ఈ ప్రాంతాన్ని అస్యశ్యామలంగా చేస్తామంటూ ఎరిక్షన్ బాబు ప్రజల అశ్వద్ధానాల మధ్య ప్రకటించారు. కరువు కాటకాలతో అలమటించిపోతున్న పశ్చిమ ప్రాంతానికి చంద్రన్న దయతో త్వరలో విముక్తి అన్నారు. ఈ సీజన్లోనే వెలుగొండకు నీర్చి పంటలతో సస్యశ్యామలంగా ఈ ప్రాంతాన్ని ఆనందంగా చూడాలన్నదే తన కోరిక అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి,మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ మండల కన్వీనర్ మొత్తం శ్రీనివాసరెడ్డి,సర్పంచి అనుముల ప్రసాదు, ఆశయ్య, పోలురాజు తదితరులు పాల్గొన్నారు.





## ఏరువాకతో వ్యవసాయానికి శ్రీకారం.. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి డోలా

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**





రైతు సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా మర్రిపూడి మండలం రామాయపాలెంలో సోమవారం నిర్వహించిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబుతో కలిసి సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి స్వయంగా నాగలి పట్టి దుక్కి దున్ని కొత్త వ్యవసాయ సీజన్‌కు శ్రీకారం చుట్టారు. అనంతరం రైతులతో కలిసి పంటల అభివృద్ధి, సాగు విధానాలు, ప్రకృతి వ్యవసాయం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు కుటుంబాల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. రైతులకు పెట్టుబడి భారం తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అన్నదాత సుఖీభవపీఎం కిసాన్ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు, సాగునీరు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా అందుబాటులోకి తీసుకొస్తున్నామని మంత్రి తెలిపారు. యాంత్రీకరణలో భాగంగా ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు, కిసాన్ డ్రోన్లు తదితర పరికరాలను సబ్సిడీపై అందిస్తున్నామని చెప్పారు. ఖిపొలం పిలుస్తోందిఖి, ఖిపొలంబడిఖి వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు శాస్త్రీయ సాగు విధానాలు, పంటల నిర్వహణ, మార్కెటింగ్, ఆధునిక సాంకేతికతపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ఉద్యాన పంటలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, హెచ్ఐడీసీ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ప్రకాశం జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ సంకల్పమని, నిర్వాసితులకు పరిహారం చెల్లింపులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు సీఎంఆర్ చెక్కులు, సబ్సిడీపై నవధాన్యాల కిట్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో రూ.45 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, సైడ్ కాలువలను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, వ్యవసాయ మార్కెటింగ్ ఛైర్‌పర్సన్ తిరుపతమ్మ, పశుసంవర్ధక శాఖ జేడీ వెంకటేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారి గోపిచంద్, ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసరావు, సెరికల్చర్ శాఖాధికారి డాక్టర్ సుజయ్, ప్రకృతి వ్యవసాయ అధికారి సుభాషిణి, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒంగోలులో రూ.3.80కోట్లతో 33/11 కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభం

- సబ్ స్టేషన్ నిర్మాణంతో లో-వోల్టేజి సమస్యలకు చెక్
- నాణ్యమైన విద్యుత్ సరఫరానే లక్ష్యం - మంత్రి గొట్టిపాటి

**ఒంగోలు, ప్రభాతవార్త**



ప్రజలకు లోవోల్టేజి సమస్యలు లేకుండా నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఒంగోలు హౌసింగ్ బోర్డు కాలనీలో రూ.3.80 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఇప్పటి వరకు 25 సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయని తెలిపారు. వాటిలో కొన్ని ఇప్పటికే ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని, మిగిలినవి తుది దశలో ఉండటంతో త్వరలోనే పూర్తి చేసి ప్రారంభిస్తామని చెప్పారు. మరో వైపు యర్రగొండపాలెంలో సుమారు రూ.70కోట్లతో ట్రాన్స్‌కో 220 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం కొనసాగుతోందని, కొత్తపట్నం, తాళ్లూరులోనూ కొత్త సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఆర్డీఎస్ఎస్ పథకంలో భాగంగా ఒంగోలు నగరంలో 240 విద్యుత్ టవర్ల నిర్మాణం చేపట్టినట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.1.20 లక్షల విలువైన 2 కిలోవాట్ల సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని మంత్రి తెలిపారు. బీసీ వినియోగదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతో రూ.98వేల సబ్సిడీ, ఓసీ వినియోగదారులకు రూ.78వేల సబ్సిడీ ఇస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంతగా విద్యుత్ రంగ అభివృద్ధి కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతోందని మంత్రి పేర్కొన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా మౌలిక వసతులను విస్తరిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ వ్యవస్థ దెబ్బతిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## కిలో పొగాకు రూ.200 తగ్గకుండా కొనుగోలు చేయాలి

- వేలం కేంద్రాల్లో అన్ని కంపెనీ వాళ్ళు పాల్గొనేలా చర్యలు చేపట్టాలి
- సీఎం చంద్రబాబు పొగాకు రైతులకు గిట్టుబాటు ధరల కల్పనకు ప్రత్యేక కృషి
- నో బిడ్ పేరుతో రైతులను నష్టపరిస్తే ప్రత్యేక చర్యలు
- వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రం పరిశీలనలో మంత్రి గొట్టిపాటి



**సంతనూతలపాడు, (మద్దిపాడు) జూన్ 29, ప్రభాతవార్త**

పొగాకు రైతుల ప్రయోజనాలను కాపాడడంలో భాగంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర ఇంధన శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. మద్దిపాడు మండలం వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్ళను మంత్రి రవికుమార్ సోమవారం పరిశీలించి అనంతరం మాట్లాడారు. కిలో పొగాకును కనీసం రూ.200కు తగ్గకుండా కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు కల్పించాలని పొగాకు కొనుగోలుదారులను మంత్రి రవికుమార్ కోరారు. వేలం నిర్వహణ, ధరల పరిస్థితి, కొనుగోళ్ల తీరుపై అధికారులను మంత్రి రవికుమార్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలే కూటమి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని అన్నారు. పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే, కొనుగోలు సంస్థల ప్రతినిధులతో అత్యవసర సమావేశం నిర్వహించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే చర్యలు చేపట్టారని తెలిపారు.. 29 పొగాకు కొనుగోలు కంపెనీలు ఉన్నప్పటికీ, వేలంలో కేవలం 9 నుంచి 10 కంపెనీలు మాత్రమే పాల్గొంటున్నాయని తెలిపారు. అన్ని కంపెనీలు తప్పనిసరిగా వేలాల్లో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు. అలాగే వేలం కేంద్రాల్లో నోబిడ్స్ లేకుండా ఉండే పరిస్థితి తలెత్తకుండా పర్యవేక్షించాలని సూచించారు. కొనుగోలు వ్యవస్థను మరింత పారదర్శకంగా, సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ధరల్లో వ్యత్యాసాలు ఉన్నప్పటికీ, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం రైతుల తరపున కొనుగోలు సంస్థలతో చర్చించి గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతులకు అనుకూలమైన ధరలు లభించేలా కంపెనీలపై అవసరమైన ఒత్తిడి తీసుకొస్తామని మంత్రి స్పష్టం చేశారు. సోమవారం ముండ్లమూరు క్లస్టర్ రెండు పరిధిలో గల 405 పొగాకుబేర్లను వేలా నికి అనుమతించారు. వీటిలో 291 పొగాకు బేళ్లకు విక్రయాలు జరిగినవి.114 పొగాకు బేళ్లు వివిధ కారణాలు చే తిరస్కరింపబడినవి. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ వేలం కేంద్రాన్ని సందర్శించడంతో కంపెనీలు వాళ్ళు నోబిడ్స్ నేడు తగ్గించారని, రోజు అధికంగా తిరస్కరిస్తున్నారని పలువురు రైతులు ఈ సందర్భంగా వాపోయారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు ఛైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్, పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విశ్వశ్రీ, జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఒంగోల్ ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు వేలం నిర్వహణ అధికారి జి. గిరి రాజ్ కుమార్, రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమైక్య అధ్యక్షులు మండవ జయంతి బాబు, మద్దిపాడు మండల టిడిపి అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, మద్దిపాడు తహసీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి, ఎంపీడీవో.డి. ఎస్. వి. ప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ జి. వెంకట సూర్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి వి. రమణయ్య, వీఆర్వో మహేంద్రరెడ్డి, పొగాకు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రగిరి వైసీపీ ఇన్‌చార్జి మోహిత్‌రెడ్డికి

### పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి ఇన్‌చార్జి దద్దాల



**పామూరు, జూన్ 29, ప్రభాతవార్త**

ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు చంద్రగిరి వైసీపీ ఇన్‌చార్జి మోహిత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనిగిరి జడ్పీటీసీ సభ్యులు మడతల కస్తూరిరెడ్డి, పామూరు మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి అంబటి కొండారెడ్డి, గొండ్లపర్తి ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బైరెడ్డి వారి జన్మదిన వేడుకలలో పాల్గొన్న దారపనేని, చంద్ర, బోయిళ్ల



**పామూరు, జూన్ 29, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గ పామూరు మండలం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, కి.శే నిర్మలాదేవి దంపతుల కుమారుడు జస్వంత్‌రెడ్డి, అనూషారెడ్డి దంపతుల కుమార్తె ఆద్య జన్మదిన వేడుకలు బెంగుళూరులోని ఈవెంట్స్ గార్డెన్స్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు, సీఎస్‌పురం మండలం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయిళ్ల నారాయణరెడ్డి పాల్గొని చిన్నారి ఆద్యకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ జన్మదిన వేడుకలలో మోపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోరబోయిన గిద్దయ్య యాదవ్, నుచ్చుపొద ఫిషర్‌మెన్ కమిటీ మాజీ అధ్యక్షులు కొలారి ఖాజాహుసేనుల్లా, పోలు సుధాకర్‌రెడ్డి, బైరెడ్డి వెంగళ్‌రెడ్డి, సుబ్బరాజు, యరశింగ్ ప్రసాద్, నారాయణ, పీఆర్ నవీన్, పవన్ కుమార్, పోతు రాగూర్, ఇర్రి కృష్ణారెడ్డి, మక్కే రాహుల్ యాదవ్, యోగిరెడ్డి, బంధువులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని చిన్నారి ఆద్యను అక్షింతలతో ఆశీర్వదించారు.

## సహకార రచ్చబండ కార్యక్రమును ప్రారంభించిన డీసీఎంఎస్ చైర్మన్ కాశిరెడ్డి



**వెలిగండ్ల, జూన్ 29, ప్రభాతవార్త**

ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘం సహకార వారోత్సవాల కార్యక్రమాన్ని సోమవారం ఉమ్మడి ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సహకార రచ్చబండ కార్యక్రమం వెలిగండ్ల పీఏసీఎస్ కార్యాలయం నందు నిర్వహించారు. అనంతరం శ్రీభగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు బొప్పరాజు లక్ష్మీనారాయణ, యద్దనపూడి నలోమన్ రాజు, వెలిగండ్ల పీఏసీఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కార్యకర్త ప్రతి కష్టంలోనూ పార్టీ అండగా ఉంటుంది

### - డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి



**వెలిగండ్ల, జూన్ 29, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు వచ్చిన ప్రతి కష్టంలోనూ పార్టీ అండగా ఉంటుందని ఉమ్మడి ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి అన్నారు. సోమవారం ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని రామగోపాలపురం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త కొప్పుల శ్రీరాములు కుటుంబానికి పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం నుంచి కేటాయించిన రూ.5లక్షల రూపాయల చెక్కును ఉమ్మడి ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దురదృష్టవశాత్తు పార్టీ కార్యకర్త మరణించడంతో కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటూ పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం నుంచి మృతుని కుటుంబానికి రూ.5లక్షల విలువ గల చెక్కును అందజేయడం పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు మరింత భరోసాని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కారంపూడి వెంకటేశ్వర్లు, మండల క్లస్టర్ ఇన్‌చార్జి మీనిగ కాశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి రామిరెడ్డి, బూత్ ఇన్‌చార్జి మీరావలి, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఎన్.నరసింహనాయుడు, స్థానిక నాయకులు రంగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు బాధ్యతగా పని చేయాలి

### - మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ గాయం సావిత్రి



**హనుమంతునిపాడు, జూన్ 29, ప్రభాతవార్త**

రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి మండల స్థాయి అధికారులతో పాటు గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారులు పని చేయాలని ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సోమవారం ఎంపీపీ గాయం సావిత్రి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సభలో వినిపించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గత మూడు సంవత్సర కాలం నుండి ఎంపీటీసీలు గౌరవ వేతనం అందజేయడం లేదని, ఎంపీటీసీ తానిగుండాల తిరుపతిరెడ్డి, సూరిశెట్టి నారాయణస్వామి సభ దృష్టికి తీసుకొచ్చారు. కనీసం ఎంపీటీసీలమని గౌరవం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి రంగ సుబ్బరాయుడు, విద్యాశాఖ అధికారులు గుర్రం పెద్దిరాజు, రమణయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ శ్రీకాంత్, హౌసింగ్ ఏఈ రసూల్, విద్యుత్ శాఖ ఏఈ మణికంఠ, ఉద్యానశాఖ అధికారి విష్ణుప్రియ, వ్యవసాయశాఖ అధికారి రవికుమార్, వెలుగు ఏపీఎం రజనీకుమారి, ఉపాధి హామీ అధికారి కేసనపల్లి వినయ్ కుమార్, డాక్టర్ సందీప్ కుమార్, వైస్ ఎంపీపీ కొదమల్ల బెంజిమెన్, డిప్యూటీ విజయ ప్రకాష్, డిప్యూటీ తహసీల్దార్ రాఘవేంద్ర, భూపతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సేవా సమితి మాజీ కార్యదర్శి చీమలమర్రి సుబ్బారావు మృతి



**ఒంగోలుకల్చరల్,జూన్ 29,ప్రభాతవార్త**

బ్రాహ్మణ పెద్దలు కురువృద్ధులు ఒంగోలు నగర ఒంగోలు నగరానికి చెందినచీమలమర్రి వెంకట సుబ్బారావు (92) సంవత్సరాలు హైదరాబాదులో ఆదివారం రాత్రి ఆకస్మికంగా మరణించారు. సోమవారం చీమలమర్రి సుబ్బారావుకు సగృహంలో పార్థివ దేహాన్ని ప్రకాశం జిల్లా బ్రాహ్మణ ప్రముఖుల శ్రేయోభిలాషులు సందర్శనార్థం ఉంచుతావని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి కార్యవర్గ సభ్యులు చీమలమర్రి సుబ్బారావు పార్థివదేహాన్ని సందర్శించి బ్రాహ్మణ ప్రముఖులు మాట్లాడుతూ కుర్తాళం పీఠం ప్రతినిధిగా అనేక సేవలు అందించారని, మంగమూరు రోడ్డులోని పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానానికి, గాయత్రి మందిర నిర్మాణానికి, ఒంగోలు రంగారాయుడు చెరువు దగ్గర బ్రాహ్మణ సేవా సమితి శుభప్రదం కమ్యూనిటీకి భవనానికి అంజయ్య రోడ్డులోని అపర కర్మల సత్రంకి వారి సహాయ సహకారాలు అందించారని బ్రాహ్మణ జాతికి ఎనలేని సేవ చేశారని సుబ్బారావు మరణించడం ప్రకాశం జిల్లా బ్రాహ్మణలకు తీరని లోటని బ్రాహ్మణ జాతికి ఆయన తుది శ్వాస వరకు సేవలందించారని గుర్తుకు తెచ్చుకొని ఆయనకు నివాళులర్పించారు. బ్రాహ్మణ సేవా సమితి గౌరవ అధ్యక్షులు బొల్లాపల్లి వెంకట సుబ్బారావు ఉపాధ్యక్షులు మద్దులూరి హరిప్రేమనాథ్ ,కార్యదర్శి మహంకాళి శేషయ్య , శ్రీకాళహస్తి దేవస్థానం సభ్యురాలు కామరాజుగడ్డ కాశీబాబు , కార్యదర్శి మహంకాళి శేషయ్య, సహకార కార్యదర్శి సముద్రాల భీమశంకర శాస్త్రీసభ్యులు గంజాం రంగనాథ ప్రసాద్, మైనంపాటి సాయికుమార్, ముక్తినూతలపాటి వాసు. బ్రాహ్మణ మహిళాలు మరియు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## 30న జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార కమిటీ సమావేశం

**చీరాల, జూన్ 29, ప్రభాతవార్త**

చీరాల నియోజకవర్గ జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార కమిటీ సమావేశం ఈనెల 30న మంగళవారం ఉదయం 11గంటలకు పేరాల పద్మశాలి కళ్యాణ మండపం నందు రాజోలు జనసేన పార్టీ ఎమ్మెల్యే డి.వరప్రసాద్ ఆధ్వర్యంలో జరుగును. ఈ సమావేశంలో పార్లమెంట్, అసెంబ్లీ, మండల, గ్రామ కమిటీ పదవులకు, అలానే వివిధ అనుబంధ సంఘాల కమిటీలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ తమ యొక్క జనసేన ఐడీ కార్డు, జనసేన పార్టీ ఉద్యమి మెంబర్ షిప్ తీసుకుని రావాల్సిందిగా జనసేన పార్టీ చీరాల నియోజకవర్గం

## ఏరువాక పున్నమి రైతు సంప్రదాయానికి ప్రతీక



**పర్చూరు, జూన్ 29, ప్రభాతవార్త**

తెలుగు రైతాంగానికి అత్యత పవిత్రమైన పండుగల్లో ఏరువాక పున్నమి ఒకటి. భూమాతను, పశుసంపదను ఆరాధిస్తూ ప్రకృతితో మనిషికున్న అవినాభావ సంబంధాన్ని చాటిచెప్పే ఈ పండుగ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రైతాంగానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జ్యేష్ట శుద్ధ పౌర్ణమి నాడు రైతులు నేల తల్లికి నమస్కరించి, ఎడ్లను అలంకరించి కొత్త సాగు పనులకు శ్రీకారం చుట్టడం తెలుగు సంప్రదాయంలో ఒక విశిష్టమైన ఆచారమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. తొలకరి జల్లులతో నేల పదునెక్కిన వేళ, ఎడ్లకు పూజలు చేసి, కొత్త నాగలితో పొలంలో తొలి దుక్కిని ప్రారంభించడం పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయమని, ఇది వ్యవసాయానికి, రైతుల జీవనానికి పశుసంపదకు ఉన్న విడదీయరాని బంధాన్ని తెలియజేస్తుందని ఆయన వివరించారు. రైతులు ఆందోళన చెందకుండా, ధైర్యంగా సాగు పనులు చేపట్టాలని, ఎదురయ్యే ఏ సమస్యకైనా ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసి, రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హామీ ఇచ్చారు. ఏరువాక పున్నమి పర్వదినం రైతుల జీవితాల్లో నూతన ఆశలు, సిరిసంపదలు తీసుకురావాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## ఉప్పుటూరు హోమియో వైద్యశాలలో మౌలిక వసతులు కరువు



**పర్చూరు, జూన్ 29, ప్రభాతవార్త**

పర్చూరు మండలంలోని ఉప్పుటూరు గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ప్రస్తుతం ఒక చిన్న గదిలోనే ప్రభుత్వం హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్, ప్రభుత్వ హోమియో వైద్యశాల విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రోజు అక్కడికి వస్తున్న రోగులు మౌలిక సదుపాయాల రీత్యా పలుఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవని , దర ప్రాంత రోగులకు మరుగుదొడ్డి సౌకర్యం లేదని, కాంపౌండర్ లేకపోవడం వలన గంటల తరబడి తాము వేచి ఉండాల్సి వస్తుందని, మందులు అమర్చుకునేందుకు మౌలిక సదుపాయాలు కూడా లేకపోవడం చాలా బాధాకరమని,, రోజు ఇక్కడికి సుదూర ప్రాంతాలైన హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, మార్టూరు, ఒంగోలు, చీరాల, చిలకలూరిపేట ఇంకొల్లు వంటి పలు చోట్ల నుండి రోగులు వస్తున్నారని, ఉప్పుటూరులో ప్రభుత్వ హోమియో వైద్యశాల పునర్నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించి, కాంపౌండర్‌ను నియమించాలంటూ మెరుగైన వసతులు కల్పించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ హోమియో వైద్య సేవల కోసం ఉప్పుటూరుకు రోజుకి సగటున 30 నుంచి 60 మంది రోగులు వస్తున్నారని, తాను ఇక్కడకు వచ్చిన కొత్తల్లో రోజుకి రెండు నుండి 10 మంది రోగులు మాత్రమే వచ్చేవారని, ప్రస్తుతం వైద్య సేవలకు వస్తున్న రోగులందరికి తాను ఎంతో ఓపికిగా వైద్యం అందిస్తున్నప్పటికి, రోగులు ఎక్కువ మంది అవడం వల్ల, సరిపడా వసతులు లేకపోవడం, కనీసం కాంపౌండర్ కూడా లేకపోవడం వల్ల తానే అందరికి మందులు కూడా కలిపి ఇవ్వాలి కాబట్టి రోగులు ఎక్కువ సేపు వేచి ఉండాల్సి వస్తుందని, తద్వారా రోగులు తీవ్ర అసంతృప్తి గురవుతున్నారని, కావున యుద్ధ ప్రాతిపదికన ఉప్పుటూరు లోని ప్రభుత్వ హోమియో వైద్యశాల పున:నిర్మాణాన్ని చేపట్టాల్సిన అవసరం ఎంతగానో ఉందని, కాంపౌండర్, స్వీపర్ నియామకం కూడా జరిగితే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని ప్రజలను ఆరోగ్యవంతులను చేయడంలో ప్రభుత్వం తరుపున నిత్యం మెరుగైన వైద్య సేవలు అందిస్తూ తన వంతు పాత్రను తాను నిరంతరం పోషిస్తూనే ఉంటానని ఆయన అన్నారు.

## జనతా వారధి కార్యక్రమం



**చీరాల, జూన్ 29, ప్రభాతవార్త**

బీజేపీ బాపట్ల జిల్లా అ ధ్యక్షులు మువ్వల వెంకట రమణారావు, బాపట్ల జిల్లా బీజేపీ జనతా వారధి కన్వీనర్ కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు సూచన మేరకు, భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న జనతా వారధి కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతో చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి ఎన్.నరసింహారావు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజల తరుపున పలు ముఖ్యమైన సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. మువ్వల వెంకటరమణారావు, కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో డ్వాక్రా, స్వయం సహాయక సంఘాల పనితీరు, మహిళా సాధికారత, సెర్ప్, మెప్మా వ్యవస్థల పారదర్శకతపై సమగ్ర సమీక్ష నిర్వహించి, అవసరమైన సంస్కరణలు చేపట్టి మహిళలకు మరింత ప్రయోజనం చేకూరేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ ఓడరేవు నుండి రామాపురం వెళ్లే రహదారిలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వంతెనల వద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, ప్రజల భద్రత దృష్ట్యా ప్రమాద హెచ్చరిక బోర్డులు, సూచికలు , అసవరమైన రక్షణ ఏర్పాట్లు తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మువ్వల వెంకట రమణారావు, కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు, డాక్టర్ తాడివలస దేవరాజు, కారంచేటి నగేష్ కుమార్, క్షత్రియ సుహాసిని, రావు జగదీష్ సింగ్, చిప్పల శ్రీను, తడవర్తి చంద్ర, జూలకంటి వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ రెండవ జాబితాకి ఎంపికైన వేటపాలెం మండల విద్యార్థినులు



**వేటపాలెం(చీరాల), జూన్ 29, ప్రభాతవార్త**

ఆర్జీయూకేటీ రెండవ జాబితాలో వేటపాలెం మండలంలోని ఇద్దరు విద్యార్థినులు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. పందిళ్ళపల్లి జడ్పీ హైస్కూల్‌కు చెందిన పొన్నూరి కీర్తి, దుర్గా కామాక్షి 572 మార్కులు, వేటపాలెం జడ్పీ హైస్కూల్‌కు చెందిన వారు. భువనేశ్వరి 571 మార్కులు సాధించి ఒంగోలు క్యాంపస్‌కి ఎంపికైనట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తలమల దీప్తి, దేవరకొండ సరోజిని తెలియజేశారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు వీరికి అభినందనలు తెలిపారు. జులై 4వ తేదీన వీరు ఇడుపులపాయలో కౌన్సిలింగ్‌కి హాజరు కావాల్సి ఉంది. ఈ సందర్భంగా వీరి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఏరువాక పున్నమి.. రైతులకు సిరిసంపదలు తీసుకురావాలి

### - ఎమ్మెల్యే మద్దులూరి





**చీరాల, జూన్ 29, ప్రభాతవార్త**

ఏరువాక పున్నమి రైతుల జీవితాల్లో నూతన ఆశలు, సిరిసంపదలు తీసుకురావాలని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పేర్కొన్నారు. సోమవారం ఏరువాక సందరనంగా శ్రీపందిళ్లమ్మ తల్లి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రైతులతో కలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య.ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య రైతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జ్యేష్ట శుద్ధ పౌర్ణమి నాడు రైతులు నేలతల్లికి నమస్కరించి, ఎడ్లనుఅలంకరించి కొత్త సాగు పనులకు శ్రీకారం చుట్టడం తెలుగు సంప్రదాయంలో ఒక విశిష్టమైన ఆచారమని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పేర్కొన్నారు. తొలకరి జల్లులతో నేల పదునెక్కిన వేళ, ఎడ్లకు పూజలు చేసి, కొత్త నాగలితో పొలంలో తొలి దుక్కిని ప్రారంభించడం పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయమని, ఇది వ్యవసాయానికి, రైతుల జీవనానికి పశుసంపదకు ఉన్న విడదీయరాని బంధాన్ని తెలియజేస్తుందని అన్నారు. సాగునీటి సౌకర్యాలను మెరుగుపరచడం, పంటలకుగిట్టుబాటు ధర కల్పించడం, రైతులకు అవసరమైన రుణ సదుపాయాలను సులభతరం చేయడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, పందిళ్ళపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బాలచంద్ర, చీరాల నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు పోలకం చంద్రశేఖర్, పందిళ్ళపల్లి పీఏసీఎస్ అధ్యక్షులు పల్లబ్రోలు శ్రీనివాసరావు, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, చీరాల మండలం జనరల్ సెక్రటరీ జంగిల్ రాముడు, చీరాల పీఏసీఎస్ అధ్యక్షులు కోటి మోహన్‌కృష్ణ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బాలకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ బహుకరణ



**మార్టూరు, జూన్ 29,ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో స్థానిక లంబాడి తండా స్కూల్లోని విద్యార్థులకు దాత బల్లికురవ మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన దూళిపాళ్ల శ్రావణి పున్నారావు పలకలు, నోట్ బుక్స్, పెన్సిళ్లు, షార్ప్నర్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దాతల సాయాన్ని సద్వినియోగ పరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, మాజీ అధ్యక్షులు జాస్తి సాంబశివరావు, షేక్ ఖాజా హుస్సేన్, దూళిపాళ్ల పున్నారావు, దూళిపాళ్ల నందకిశోర్, ఉపాధ్యాయులు శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రథోత్సవానికి పకడ్బందీ పోలీస్ బందోబస్తు



**సింగరాయకొండ, జూన్ 29, ప్రభాతవార్త**

పాత సింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా జులై 1న జరిగే కల్యాణోత్సవం, రథోత్సవానికి పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ఆదేశించారు. సోమవారం దేవస్థానంలో జరుగుతున్న ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, పోలీసు, దేవస్థానం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రథోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి, భక్తుల రాకపోకలు సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రథోత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం స్వామి వారి చిత్ర పటాన్ని డీయస్పీ కి అందజేశారు.ఈ పరిశీలనలో దేవస్థానం పాలకమండలి చైర్మన్ సన్నెబోయిన శ్రీనువాసులు నాయుడు, ఈవో కృష్ణవేణి, సీఐ వై. శ్రీహరి, ఎస్ఐ సుదీర్ కుమార్, దేవస్థానం అధికారులు,గ్రామ నాయకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ



**సింగరాయకొండ, జూన్ 28,ప్రభాతవార్త**

పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక కందుకూరు రోడ్డులోని మూడు బొమ్మల సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీకి వైద్యాధికారులు డాక్టర్ లావణ్య,డాక్టర్ పావని నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ లావణ్య మాట్లాడుతూ, ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు. మండలంలో 37 పోలియో బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్‌స్టేషన్, రైల్వే స్టేషన్‌లలో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. 'వేయించక్కొ పోలియో చుక్క' నినాదాలతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పీరయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ, రాజమ్మ, విజయమ్మ, కళ్యాణి, ఆరోగ్య సహాయకులు సుభాకర్, శ్రీనివాసులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏరువాక పౌర్ణమికి అమ్మవారికి విశేష పూజలు





**పొన్నలూరు, జూన్ 29 ,ప్రభాతవార్త**

జ్యేష్ఠ మాసం ఏరువాక పౌర్ణమి, మూలా నక్షత్రం సందర్భంగా పొన్నలూరు గ్రామంలోని జమదగ్ని సమేత రేణుక అంకమ్మ అమ్మవారి దేవాలయంలో సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తన్నీరు మధుబాబు ఆధ్వర్యంలో అమ్మవారికి పవిత్ర అభిషేకం, హోమం తదితర వైదిక కార్యక్రమాలను వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు.

## కందుకూరులో టెట్ మెటీరియల్ అందచేత



**కందుకూరు జూన్ 29 ప్రభాతవార్త**

ఉపాధ్యాయ అర్హతాపరీక్షకు సంబందించిన మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవోలు సుబ్బారెడ్డి,నాగకుమార్ శర్మలు ఉపాధ్యాయులుకు సూచించారు.సోమవారం స్థానిక ఎంఈవో కార్యాలయంలో యూటీఫ్ ఆధ్వర్యంలో ఈ మెటీరియల్‌ను పలువురు ఉపాధ్యాయులుకు అందచేశారు.ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే తయారుచేయబడిన ఈ మెటీరియల్ ఉత్తమ ఫలితాలు అందిస్తోందని ఆశాబావం వ్యక్తం చేశారు.ఇన్‌సీర్వీసు ఉపాధ్యాయులుకు ఇది ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కామ్రేడ్ ముప్పరాజు కోటేశ్వరరావు,ఓవి రమణయ్య,యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పొన్నగంటి వెంకటేశ్వర్లు,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దామా కొండపనాయుడు మరియు చిత్తారి వెంకటేశ్వర్లు జిల్లా కౌన్సిలర్స్ పొందూరి మురళీకృష్ణ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీచరు సుబరత్తమ్మ సేవలు చిరస్మరణీయం



**కందుకూరు జూలై 29, ప్రభాతవార్త**

కందుకూరుబాలికల ఉన్నతపాఠశాల ఉపాధ్యాయిని సుబరత్తమ్మ సోమవారం పదవీ విరమణ చేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయిని కె.ద్వారకారాణి నేతృత్వంలో సహచర సిబ్బంది సుబ్బరత్తమ్మ దంపతులును ఘనంగా సన్మానించారు. వీడ్కోలు సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంఈవో రవి, ఎంఈవోలు సుబ్బారెడ్డి, నాగకుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు. వీరితోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొని ఆమె సేవలును గుర్తుచేసుకున్నారు. ఆమె కుటుంబసభ్యులతోపాటు బందుమిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీరామదూత క్షేత్రంలో నందీశ్వరునికి పూజలు



**కొనకనమిట్ల, జూన్29, ప్రభాతవార్త**

కొనకనమిట్ల - పుట్లూరివారిపల్లి రోడ్డు కూడలిలోని శ్రీరామదూత క్షేత్రంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఏరువాక పౌర్ణమి పూజలు నిర్వహించారు.ఆలయ వేదపండితులు అకలంకం వెంకటరామకృష్ణచార్యులు ఆధ్వర్యంలో నందీశ్వరునికి,ఆలయంలోని విఘ్నేశ్వర, వెంకటేశ్వరస్వాములకు మంత్రోచ్చరణలతో పూజలు నిర్వహించారు. పూజలు అనంతరం భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

## కరాటేలో పొదిలి విద్యార్థుల ప్రతిభ



**పొదిలి, జూన్ 29, ప్రభాతవార్త**

రాష్ట్ర కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ షిప్‌లో మార్కాపురం జిల్లా పొదిలికి చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనపరిచి పలు విభాగాల్లో అత్యుత్తమ స్థానాలు సాధించారు.ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా కరాటే అసోసియేషన్ కార్యదర్శి వడ్డె వేణును నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. పోటీల్లో కరాటే విభాగంలో పొదిలికి చెందిన నాగిరికంటి వెంకట నాగ సాయి కీర్తిక(11) ద్వితీయ స్థానం, నాగిరికంటి వెంకట నాగ సాయి ప్రతీక(14), తృతీయ స్థానం సాధించారు. అలాగే అక్కుడాసు అన్వ(15), పొరాళ్ల ఉమామహేశ్వరి(13) నాలుగో స్థానాల్లో నిలిచి ప్రతిభ చాటారు. విజేతలను నిర్వాహకులు, కరాటే శిక్షకులు, తల్లిదండ్రులు అభినందించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లా, రాష్ట్రానికి మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు.

## సర్ పక్రియపై ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి సమావేశం

**మార్టూరు, జూన్ 29, ప్రభాతవార్త**

మార్టూరులోని తహసీల్దార్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులు, సూపర్‌వైజర్లతో సర్‌పై నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.లవన్న సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ, డిజిటలైజేషన్ పక్రియను తగిన ఆధారాలతో పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్టూరు తహసీల్దార్ టి.ప్రశాంతి, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో పాల్గొన్నారు.

# మార్కాపురం వార్త

## త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థినికి అభినందనలు

రాచర్ల, జూన్ 29, ప్రభాతవార్త



త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థిని గోపవరం సుప్రజను జేపీ చెరువు జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బెల్లంకొండ వెంకట రంగయ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెల్లంకొండ వెంకట రంగయ్య మాట్లాడుతూ విద్యార్థిని గోపవరం సుప్రజ జేపిచెరువు జడ్‌పిహెచ్ఎస్‌లో (570మార్కులు) సాధించి పాఠశాలకు పాఠశాలకు మంచి పేరు తేవడం జరిగిందని అన్నారు. అలాగే విద్యార్థులందరూ కష్టపడి చదివి వచ్చే సంవత్సరం పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. ఎస్ఎంసి చైర్మన్ మహబూబ్ బాషా మాట్లాడుతూ ఇంతవరకు 25 సంవత్సరాలలో ఈ మార్కులు సాధించినవారు లేరని మొట్టమొదటగా ఈ పాఠశాలలో సుప్రజ అన్ని మార్కులు సాధించిందని తెలిపారు. అనంతరం విద్యార్థినీ సుప్రజను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్‌తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సుప్రజ తండ్రి శేషిరెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ ఎమ్మెల్యే పంతం నానాజీపై చట్ట పరమైన తీసుకోవాలి

**- గిద్దలూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కేపీ నాగార్జున రెడ్డి, వైసీపీ శ్రేణులు**

గిద్దలూరు, జూన్ 29, ప్రభాతవార్త



ఇటీవల కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి చేసిన విద్వేషపూరిత, అమానవీయ వ్యాఖ్యలపై,ఆయన రెచ్చగొట్టే ధోరణిపై వెంటనే కేసు నమోదు చేయాలని కోరుతూ మార్కాపురం మాజీ ఎమ్మెల్యే,గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జికేపీనాగార్జున రెడ్డి, నియోజకవర్గ వైసీపీ శ్రేణులతో కలిసి గిద్దలూరు పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు. నానాజీ ఈ నెల 21వ తేదీన మీడియాతో మాట్లాడుతూ సభ్య సమాజం నిరసించే విధంగా ప్రాంతీయతను రెచ్చగొట్టేలా, అమానవీయ వ్యాఖ్యలు చేశారని ఈ వ్యాఖ్యలపై, వాటిని సోషల్ మీడియాలో ప్రచారం చేసిన కూటమి నాయకులు, కార్యకర్తలపై విద్వేష పూరిత, రెచ్చగొట్టే కుట్రగా వెంటనే కేసు నమోదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వైసీపీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# దమ్ముంటే బహిరంగ చర్చకు రండి

**- ఎవరు అభివృద్ధి చేశారో ప్రజలే తేలుస్తారు - ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**

**- గిద్దలూరు వైసీపీ ఇన్‌చార్జ్ నాగార్జున రెడ్డికి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సవాల్**

గిద్దలూరు, జూన్ 29, ప్రభాతవార్త



గిద్దలూరు వైసీపీ ఇన్‌చార్జ్ కుందురు నాగార్జున రెడ్డికి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. ప్రజలను తప్పుదోవ పట్టించే విమర్శలు చేయడం మానేసి, దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. గిద్దలూరు నియోజకవర్గానికి ఎవరు ఎక్కువ అభివృద్ధి చేశారో, ప్రజల కోసం ఎవరు నిజాయితీగా పనిచేశారో ప్రజల సమక్షంలో చర్చించి తేల్చుకుందామని ఎమ్మెల్యే అన్నారు. వాస్తవాలను పక్కనబెట్టి అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు ఎంత చేసినా ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. మార్కాపురం నుంచి వచ్చి గిద్దలూరు ప్రజల ప్రయోజనాలకు భంగం కలిగించే రాజకీయాలు చేయవద్దని, స్థానిక ప్రజల అభివృద్ధే అందరి లక్ష్యంగా ఉండాలని నాగార్జున రెడ్డిని కోరారు. రాజకీయ విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని, అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిద్దలూరు నియోజకవర్గంలో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, సాగునీరు, మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు అబద్ధపు ప్రచారాన్ని కాకుండా అభివృద్ధిని చూసి నిర్ణయం తీసుకుంటారని ఆయన అన్నారు.

## అనారోగ్యంతో బాధపడే వారికీ, ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి

**- నియోజకవర్గంలోని 60 మందికి రూ.35,53,75800లు చెక్కులు పంపిణి**

గిద్దలూరు, జూన్ 29 ,ప్రభాతవార్త



గిద్దలూరు నియోజకవర్గంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న 60 మందికీ 20 వ విడతగా మంజూరు అయిన,రూ 35,53,75800లు ముఖ్యమంత్రి సహాయ నిధి, చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనారోగ్యంతో బాధపడే వారికీ ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక ఆపన్న హస్తం లాంటిదని అన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం పట్టణాల్లోని కార్పొరేట్ హాస్పిటల్స్ లో పేదవారు నాణ్యమైన వైద్యం పొందవచ్చునని, వారికీ అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పొందవచ్చునన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అనేకమంది పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికీ అండగా నిలవాలన్నదే చంద్రన్న కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని 1138 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 9,62,01,41,700లు అందచేయటం జరిగిందన్నారు. ప్రభుత్వం చేసిన మంచి ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తుందని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్‌లు, జడ్‌పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈఆర్ఓకు బిఎల్ఏ ఫారాలు అందించిన ఆకుల నాగేష్



**మార్కాపురం జిల్లా :** 29/06/2026 భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర, జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు గిద్దలూరు అసెంబ్లీ బిఎల్ఏ 1 ఆకుల నాగేష్ ఆధ్వర్యంలో గిద్దలూరు ఆర్ఓ కార్యాలయంలో గిద్దలూరు మండల భారతీయ జనతా పార్టీ బిఎల్ఏ ఫారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు రూరల్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కె.వెంకటేశ్వరరెడ్డి, భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాషి వెంకట రామాంజనేయులు,రాచర్ల మండల బీజేపీ అధ్యక్షులు దూదేకుల మహేష్, పట్టణ బీజేపీ నాయకులు వి భూపాల్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**- బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం**

కనిగిరి, జూన్ 29, ప్రభాతవార్త



పట్టణంలోని అమరావతి మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందిన విద్యార్థులకు మొత్తం 57 మందికి రూ.30లక్షల విలువైన సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య చికిత్సల భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. అత్యవసర సమయంలో ఈ నిధి అనేక కుటుంబాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రి సహాయనిధి అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## మానవత్వం చాటిన జిల్లా కలెక్టర్ విజయసునీత

మార్కాపురం, జూన్ 29 ప్రభాతవార్త

ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తికి సకాలంలో వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకుని మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత మానవత్వాన్ని చాటుకున్నారు. సోమవారం మధ్యాహ్నం మార్కాపురం-తర్లుపాడు రహదారి పై రెండు మోటార్‌సైకిళ్ల ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడి రోడ్డుపక్కన పడిపోయాడు. అదే సమయంలో కలెక్టరేట్ నుంచి మార్కాపురం పట్టణానికి వెళ్తున్న జిల్లా కలెక్టర్ విజయ సునీత ప్రమాదాన్ని గమనించి వెంటనే తన వాహనాన్ని నిలిపివేశారు. ఆమె వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి, గాయపడిన వ్యక్తికి తక్షణ సహాయం అందేలా దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం గాయపడిన వ్యక్తిని అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించే వరకు అక్కడే ఉండి చర్యలు చేపట్టారు. కలెక్టర్ చూపిన సమయస్ఫూర్తి, మానవత్వం పట్ల స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేస్తూ, సకాలంలో స్పందించడం వల్ల గాయపడిన వ్యక్తికి వెంటనే వైద్య సేవలు అందాయని తెలిపారు.



## త్రిముఖ దుర్గాంభను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

సీఎస్‌పురం, జూన్ 29, ప్రభాతవార్త



ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం పర్యాటక కేంద్రమైన బైరవకోనలో సోమవారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం వైసీపీ పరిశీలకులు కదిరి బాబురావు శ్రీత్రిముఖ దుర్గాంభ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా సుందర జలపాతాన్ని వీక్షించారు. అనంతరం కాలభైరేశ్వర స్వామి, త్రిముఖ దుర్గాంభ, బర్గులేశ్వర స్వామి, నగరేశ్వర స్వామిలను దర్శించుకుని కుంకుమార్చన, అభిషేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కదిరి బాబురావుని దేవస్థానం అర్చకులు శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్డీవో మేడా రమేష్‌రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్తలు టి.గిరిధర్‌రెడ్డి,వెంకట్రామిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి,గోను చంద్రశేఖర్‌రెడ్డి, ఇంజనీర్ ఎల్.శ్రీనివాసరావు, బండారు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# ఉద్యాన పంటల వైపు రైతులు దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ విజయ సునీత - తొలి దశలో 16 వేల హెక్టార్లలో పండ్ల తోటల అభివృద్ధి**

**- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**

మార్కాపురం, జూన్ 29,ప్రభాతవార్త

వ్యవసాయంతో పాటు ఉద్యాన పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత సూచించారు. మార్కాపురం మండలం వేములకోట గ్రామంలో సోమవారం నిర్వహించిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు,నాణ్యమైన విత్తనాలతో సాగు చేస్తే ఆశించిన దిగుబడులు సాధించవచ్చన్నారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున ప్రభుత్వం సూచించిన విధంగా, వ్యవసాయశాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ పంటల సాగు చేపట్టాలని సూచించారు. రైతులకు అవసరమైన వ్యవసాయ సలహాలు, సూచనలు ఏపీ ఎయిమ్స్ (ఏ పీ ఏ ఐ ఎం ఎస్ ) యాప్ ద్వారా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే 1.15 లక్షల మంది రైతులు ఈ యాప్‌లో నమోదు చేసుకున్నారని వెల్లడించారు. పశ్చిమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం దూరదృష్టికి నిదర్శనమని కలెక్టర్ పేర్కొన్నారు. రానున్న మూడేళ్లలో 63 వేల హెక్టార్లలో ఉద్యాన పంటల సాగు విస్తరణ లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఏరువాక కార్యక్రమాన్ని ప్రారంభించడం శుభపరిణామమన్నారు. రైతులు వ్యవసాయంపట్ల మరింత మక్కువతో ఉండాలని, ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని తెలిపారు. మార్కాపురం నియోజకవర్గంలో తొలి దశలో 16 వేల హెక్టార్లలో పండ్ల తోటల అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. అలాగే నియోజక వర్గంలోని 40 గ్రామాలకు త్వరలో తారు రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు,జిల్లా వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి అధికారి బాలాజీ నాయక్, ప్రకృతి వ్యవసాయ విభాగం డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ సుదర్శన్ రాజు, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పీడీ జెనెమ్మ, ఉద్యాన శాఖ అధికారి రమేష్,మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటరెడ్డి,ఇతర అధికారులు, సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.







# హార్టికల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు రుణాల ప్రోత్సాహం

**- ప్రభుత్వ రుణాలతో ఆర్థికాభివృద్ధి సాధించండి - కలెక్టర్ విజయ సునీత**




మార్కాపురం, జూన్ 29 ,ప్రభాతవార్త

ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత సూచించారు. బ్యాంకులు ప్రభుత్వ సంక్షేమ, స్వయం ఉపాధి పథకాల అమలులో చురుకుగా వ్యవహరించి అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందించాలని ఆమె ఆదేశించారు. సోమవారం మార్కాపురం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా కన్సల్టేటివ్ కమిటీ (డీసీసీ) సమావేశంలో వార్షిక రుణ ప్రణాళిక, ప్రభుత్వ సబ్సిడీ రుణాల అమలు, వివిధ రంగాలకు రుణాల మంజూరు పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంతో పాటు వ్యవసాయేతర రంగాలకు కూడా రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కౌలు రైతులకు సీసీఆర్ఆర్ పథకం కింద రుణాలు అందేలా బ్యాంకులు చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కాపురం ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు అవసరమైన రుణాలను ప్రోత్సహించాలని బ్యాంకర్లకు సూచించారు. అలాగే డీఆర్‌డీఏ, మెప్మా అధికారులు స్వయం ఉపాధి రుణాల మంజూరుతో పాటు వాటి సకాల వసూళ్ల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ రుణ పథకాల లక్ష్యాలను పూర్తి చేసి, లబ్ధిదారుల ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ షాహీర్, యూనియన్ బ్యాంక్ డీజీఎం రవికుమార్, ఎస్‌బీఐ ఆర్ఎం అప్పలరాజు, ఏపీజీబీ ఆర్ఎం వెంకటేశ్వర్లు, రిజర్వ్ బ్యాంక్ ఎల్‌బీఓ ఎలమందరెడ్డి, నాబార్డ్ డీడీఎం రవికుమార్, వ్యవసాయ శాఖ జిల్లా ఇన్‌చార్జి అధికారి బాలాజీ నాయక్, ఉద్యాన శాఖ అధికారి రమేష్, మైక్రో ఇరిగేషన్ పీడీ జెన్నెమ్మ,డీఆర్‌డీఏ ఏపీడీ నీలకంఠారెడ్డి, ఇతర అధికారులు, బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు వాగుమడుగు ఏరువాక పోలేరమ్మ తిరునాళ్ల

కొనకనమిట్ల, జూన్ 29, ప్రభాతవార్త



మండలంలోని వాగుమడుగు గ్రామంలో కొలువైన పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ల మంగళవారం అత్యంత వైభవంగా జరగనుంది. సోమవారం నిలువు ఉత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్‌లకు ప్రత్యేక అలంకరణ చేశారు. ప్రతి ఏటా ఏరువాక పౌర్ణమి నాడు తిరునాళ్లను జరుపుకుంటారు. ఇక్కడ అమ్మవారిని ఏరువాకపోలేరమ్మగా కొలుస్తారు. రాత్రి తిరునాళ్ల లో రెండు వైకాపా, రెండు టీడీపీలకు చెందిన విద్యుత్ ప్రభలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. తిరునాళ్ల సందర్భంగా వాగుమడుగు పంచాయతీలోని రేగడిపల్లెలో ఒక విద్యుత్ ప్రభ ఏర్పాటుకు సిద్ధం చేశారు. జిల్లాల నలుమూలల నుంచే కాకుండా తెలంగాణ రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటారు.

**పటిష్ట బందోబస్తు :**

తిరునాళ్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పొదిలి సీఐ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఐదు మంది ఎస్సైలు, 90 మంది పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారన్నారు.

## సకాలంలో రైతుకు భరోసా.. మురళీధర పీఏసీఎస్‌లో వారోత్సవాలకు శ్రీకారం

కనిగిరి, జూన్ 29, ప్రభాతవార్త





కనిగిరి మండలం లింగారెడ్డిపల్లి రైతుల ఆర్థికాభివృద్ధి, సహకార సంఘాల సేవలపై అవగాహన కల్పించే లక్ష్యంతో సహకార వారోత్సవాలు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, డీసీఎల్‌సీఓ ఆదేశాల మేరకు మురళీధర ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) ఆధ్వర్యంలో సహకారవారోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సహకారంతో సమృద్ధికి ఐదు సంక్షిప్త సందేశాలు అనే ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కమతం వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రైతులు సహకార సంఘాల్లో సభ్యత్వం పొందడం ద్వారా తక్కువ వడ్డీతో వ్యవసాయ, పంట రుణాలు, బ్యాంకింగ్ సేవలు, ఎరువులు, విత్తనాలు వంటి సౌకర్యాలను సులభంగా పొందవచ్చని వివరించారు. సొసైటీ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. అలాగే ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రుణాలు, సబ్సిడీలను సహకార సంఘాల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పొదుపు అలవాటు, పెట్టుబడుల ప్రణాళిక రైతుల ఆర్థిక స్థిరత్వానికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పిచ్చాల శ్రీనివాస్‌రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గంగవరపు నాగిరెడ్డి, బూత్ కన్వీనర్ మండాది మాలకొండారెడ్డి, కమతం రంగారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శెట్టిపల్లి మాలకొండయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగేంద్రబాబు, స్కూల్ చైర్మన్, బూత్ ఇన్‌చార్జి అమ్మిరెడ్డి శేఖర్‌రెడ్డి, బూత్ ఇన్‌చార్జి సెలవుకూరి మాలకొండారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కమతం కొండారెడ్డి, రైతులు, గ్రామ సిబ్బంది, బ్యాంకు సిబ్బంది, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

## రైతులను, యువతను దృష్టిలో పెట్టుకొని ఈ గోదామును వాడుకలోకి తేవాలి

**- కోరుతున్న ప్రజలు**

యర్రగొండపాలెం, జూన్ 29, ప్రభాతవార్త





యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని పౌరసరఫరాల గోదాము గత10 ఏళ్ళుగా నిరుపయోగంగా పడి ఉంది. బ్రిటీష్ కాలం నాటి ఈ రేకుల గోదాము చెక్కు చెదరకుండా ఉంది. గతంలో నియోజకవర్గంలోని పలుమండలాలైన యర్రగొండపాలెం,పుల్లలచెరువు, త్రిపురాంతకం పంచాయతీలలోని రేషన్ దుకాణాలకు ఈ గోదాము నుంచే రేషన్ సరుకులు సరఫరా జరిగిన విషయం తెలిసిందే. తహసీల్దార్ కార్యాలయ ఆవరణం నుంచి మారిన కొత్త బియ్యం గోదాము వినుకొండ రోడ్డు గొళ్ళవిడిపి గ్రామం దాపులో నిర్మించడంతో మొత్తం అక్కడికి మారిపోవడం జరిగింది. అప్పటి నుంచి ఈ గోదాము వాడకం లేక ఇలా నిరుపయోగంగా మారిపోయింది. ఈ గోదామును పునరుద్ధరించి, ప్రజలకు ఉపయోగకరంగా మార్చడానికి ప్రభుత్వం, స్థానిక అధికారులు ప్రయత్నాలు చేయడం లేదు అనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ గోదామును రైతులను దృష్టిలో పెట్టుకొని రైతుకు సంబంధించి ప్రయోజనం చేకూరే రీతిలో ప్రత్యామ్నాయాలు ఆలోచించాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. పట్టణం నడిబొడ్డులోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో ఉండే ఈ గోదామును నిరుపయోగంగా వదిలేయకుండా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా వీటిని ట్రైనింగ్ సెంటర్లుగా మార్చే ఆలోచన చేయాలని యువత, ప్రజలు కోరుతున్నారు. పట్టణ ప్రాంత ప్రజల అవసరాల కోసం వీటిని విశాలమైన సమావేశ మందిరాలుగా మార్చే ఆలోచైన చేయడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# గ్రామీణ విద్యార్థుల్లో విద్యావికాసానికి దాత

## ఆరె సింగయ్య సేవలు అభినందనీయం

**- ఎంఈఓ ఈమని రమణయ్య**

నాగులుప్పలపాడు, జూన్ 29, ప్రభాతవార్త





మండలంలోని బి.నిడమానూరు గ్రామంలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయ ప్రాంగణంలో ఆరె బుల్లయ్య - సుబ్బమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో గ్రామ పరిధిలోని నాలుగు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పరీక్షల విజేతలకు బహుమతి ప్రధానోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి ఈమని రమణయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి, పోటీతత్వం, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో దాత ఆరె సింగయ్య తమ తల్లిదండ్రులు ఆరె బుల్లయ్య-సుబ్బమ్మల పుణ్యస్మృతికి స్థాపించిన ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న విద్యా సేవలు నిజంగా ప్రశంసనీయమని కొనియాడారు. సమాజాభివృద్ధికి విద్యే మూలస్తంభమని, విద్యార్థులు దాతలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, గురువులకు గ్రామానికి, దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపకులు ఆరె సింగయ్య, ముఖ్య అతిధి ఎంఈఓ ఈమని రమణయ్యని దుశ్శాలువా కప్పి జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన విశిష్ట అతిథులను సైతం శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. లీలావతి మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతి కోసం ఆరె సింగయ్య చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చెంచిరెడ్డి, షేక్ మౌలాలి, పులిచెర్ల సుధాకర్‌రెడ్డి, మొగిలిచర్ల సుబ్బారావు, నన్నెబోయిన వెంకటప్పయ్యలు మాట్లాడారు. ఈ సందర్భంగా తుమ్మలగుంట కాశీం సాహెబ్, షేక్ ఫరీద్, యెద్దూరి వెంకట సుబ్బయ్య, వల్లూరి గోపాలరావు, గారపాటి రోశయ్య - గంగమ్మ దంపతులు, దేవభక్తుని సత్యనారాయణ, రవీంద్రబాబు ట్రస్టు తరుపున ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలేటి శేషగిరిరావు, నాగబోయిన వెంకట్రావు, పాలేటి జగదీష్, నన్నెబోయిన శివరామయ్యతో పాటు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్డీ లేకుండా ఇంటి పన్నుల చెల్లింపునకు నేడే చివరి అవకాశం

కనిగిరి, జూన్ 29, ప్రభాతవార్త



2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి విడత ఆస్తి పన్నులను వడ్డీ లేకుండా చెల్లించేందుకు జూన్ 30 చివరి తేదీ అని కనిగిరి మున్సిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పన్ను చెల్లింపుదారులకు పిలుపునిచ్చారు. ఇంటి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులు, నీటి పన్నులను నిర్ణీత గడువులోగా చెల్లించి వడ్డీ భారం నుంచి తప్పించుకోవాలని సూచించారు. అలాగే పన్ను హెచ్చుతగ్గులు, యాజమాన్య పేరు మార్పులు, పన్ను మాఫీ వంటి ప్రక్రియలను చేపట్టాలంటే ముందుగా బకాయి పన్నులను పూర్తిగా చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పురపాలక సంఘం కార్యాలయం, వార్డు సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన కౌంటర్లలో పన్నులు చెల్లించే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. పురపాలక పరిధిలోని ఇంటి యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంగళవారం లోపు తప్పనిసరిగా పన్నులు చెల్లించాలి.

## కాడి కదిలింది.. ఘనంగా ఏరువక పౌర్ణమి వేడుకలు

- సూరేపల్లిలో ఉండ్రాళ్ల ఊరేగింపు

**బల్లికురవ జూన్ 29( ప్రభాతవార్త)**



పుడమినే నమ్ముకున్న భూమి పుత్రులు ఏరువాక పర్వదిన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తుంటారు. సోమవారం ఈ పర్వదినం సందర్భంగా విఘ్నేశ్వరుని దేవాలయాలలో ప్రత్యేక పూజలు, ప్రతి గ్రామంలోనూ అన్న సంతర్పణ కొనసాగాయి. తమ కుటుంబ ఆర్థిక అభివృద్ధిలో ప్రత్యేక భూమిక పోషిస్తున్న ఎడ్ల జతలకు ప్రత్యేక అలంకరణలు చేసి, ముళ్ళు కర్ర చేతబట్టి, కోటేరు వేసుకొని, ఏరువాక సాగారో అన్నో చిన్నన్న అంటూ సామూహికంగా భూమి తల్లిని దున్నేందుకు తరలి వెళ్లారు. తొలకరి వర్షపు జల్లులు, ఏరువాక రోజున పుడమి తల్లిని తాకాయి. అనాదిగా ఈ మాసాన్ని అమ్మవారిని( ప్రకృతి) అయ్యవారిని (భూమి)గా, రైతు సోదరులు పూజిస్తుంటారు. ఈ పౌర్ణిమ పశువులకు, వ్యవసాయదారులకు, ప్రకృతి ప్రేమికులకు విశేషంగా చెప్పుకొనే పండుగ. అలాంటి ఈ పర్వదినాన్ని ఉండ్రాళ్ళ బుట్ట నెత్తిన పెట్టి, ముళ్ళు గర్ర చేతబట్టి, భూమాతకు చెల్లించేందుకు నగరోత్సవాలు నిర్వహిస్తుంటారు. మండలంలోని సూరేపల్లి గ్రామంలో ఈ ఉత్సవం కన్నుల పండుగ లా కొనసాగింది.సూరేపల్లి గ్రామంలోని లక్ష్మీ గణపతి ఆలయంలో ఉండ్రాళ్లను స్వామివారికి నివేదించి,,అనంతరం గ్రామోత్సవంగా పొలాల్లోకి వెళ్లి వ్యవసాయ పనులు ప్రారంభించి, ఉండ్రాళ్లను చల్లుకున్నారు. వేడుకల్లో భాగంగా ఆలయం వద్ద అన్నసంతర్పణ జరిగింది. మహిళలు, విద్యార్థులు, అన్నదాతలకు అండగా ఏరువాక ఉత్సవాల్లో పాల్గొన్నారు. బల్లికురవలోని వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో వేకువజామనే ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని విశేషంగా అలంకరించారు..



## అడవి పాలెం అన్నదాతకు అరుదైన పురస్కారం

**బల్లికురవ జూన్ 29( ప్రభాతవార్త)**



అద్దంకి నియోజకవర్గ పరిధిలోని అడవి పాలెం గ్రామానికి చెందిన దేవినేని హనుమయ్యకు ఏరువాక పౌర్ణమి సందర్భంగా సోమవారం అరుదైన పురస్కారం లభించింది. హైదరాబాద్ నాంపల్లి లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో ఈ కార్యక్రమంలో కొనసాగింది.నవ నిర్మాణ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహించిన ఏరువాక అగ్రీ ఎక్సెలెన్స్ అవార్డ్స్ 2026 లో దేవినేని హనుమయ్య వ్యవసాయ రంగంలో గత 50 సంవత్సరాలు గా అద్భుతమైన ప్రతిభ కనబరిరిచినందుకు, ప్రత్యేక అవార్డును అందజేయడంతో పాటు, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి,ప్రముఖ సిని హాస్య నటుడుబాబు మోహన్, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన చేతులు మీదగా హనుమయ్యకు ఘన సన్మానం కొనసాగింది. అన్నదాతల కృషిని గుర్తిస్తూ, వారిని మరింతగా ప్రోత్సహిస్తున్న ట్రస్ట్ నిర్వాహకులు, వ్యవసాయ శాస్త్రవేత్త పొన్నాన రాంబాబు, జ్యోతి లను రైతన్నలను ప్రోత్సహిస్తున్నందుకు అభినందనల పరంపర కొనసాగుతుంది.



## కొనిదేనలో దేవాలయ భూములకు పెరిగిన ఆదాయం

**బల్లికురవ జూన్ 29( ప్రభాతవార్త)**

మండలంలోని కొనిదేన గ్రామంలో దేవదాయ శాఖ ఈవో కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం శంకర స్వామి ఆలయంలో దేవాలయ భూములకు కవులు వేలంపాట నిర్వహించారు. శంకరస్వామి దేవాలయానికి చెందిన రెండు బిట్లు కు వేలం నిర్వహించగా రూ 19000 ధర పలికింది. గతంతో పోలిస్తే వెయ్యి రూపాయలు అదనపు ఆదాయం, సమకూరింది. వేణుగోపాల స్వామికి చెందిన రెండు బిట్లు కు వేలం నిర్వహించగా రూ 29,500 ధర పలికింది. గతంతో పోలిస్తే, 11,500 అదనపు ఆదాయం సమకూరింది. రామలింగేశ్వర స్వామికి చెందిన రెండు బిట్లు వేలం నిర్వహించగా రూ 15,500 ధర సమకూరింది. గతంతో పోలిస్తే 500 అధికంగా పలికింది.

## ప్రమాదకర ప్రాంతాలలో కుంభాకార దర్పణాలు ఏర్పాటు

**బల్లికురవ జూన్ 29(ప్రభాతవార్త)**



అద్దంకి నార్కట్పల్లి రాష్ట్రీయ రహదారిపై మండల సరిహద్దులోని ప్రమాదకర ప్రాంతాలలో సోమవారం సాయంత్రం కుంభాకార దర్పణాలు ఏర్పాటు చేశారు. సంతమాగులూరు సిఐ శేషగిరిరావు పర్యవేక్షణలో, ఎస్సై నాగరాజు, సిబ్బంది దర్పణాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ శేషగిరిరావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్లు ధరించి రహదారిపైకి రావాలన్నారు. ప్రమాదకర ప్రాంతాలలో ఈ దర్పణాలు ఏర్పాటు వల్ల ప్రమాదాలను కొంతమేర అరికట్టవచ్చు అన్నారు.

## మంగమూరు హత్యకేసులో 5గురు ముద్దాయిలు అరెస్టు

**సంతనూతలపాడు, జూన్ 29, ప్రభాతవార్త**

మండలంలోని మంగమూరు గ్రామంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన పిల్లి అశోక్( 26) హత్య కేసులో ఐదుగురు ముద్దాయిలను ఒంగోలు రూరల్ సిఐ ఎం.శేషగిరిరావు ఆధ్వర్యంలో సంతనూతలపాడు ఎస్ఐ వేజెండ్ల అజయ్ బాబు, పోలీస్ సిబ్బంది సోమవారం అరెస్టు చేశారు. మంగమూరు అంబేద్కర్ నగర్ కు చెందిన అల్లడి చందు, పె య్యాల సతీష్, ఆలూరి సంతోష్ కోపం గోపన బోయిన హజరత్ బాబు, అద్దంకి మండలం తిమ్మాయిపాలెంకు చెందిన జ్యోతి చక్రవర్తి అలియాస్ సుమంత్‌లను సోమవారం మధ్యాహ్నం మంగమూరు పేర్నమిట్ట రహదారి సమీపంలో ఈ ముద్దాయిలను అరెస్ట్ చేశారు. ఈనెల 21వ తేదీ రాత్రి మంగమూరు ఎన్ఎస్పి కాలువ చెరువు ప్రాంతంలో సదరు మద్యం తాగుతున్న పిల్లి అశోకుని సదరు నిందితులు ఇనప రాడుతో తల మీద కొట్టి కత్తితో పొడిచినట్టు తెలిపారు. అక్కడికి వచ్చిన మధును కూడా వీరు కొట్టినట్టు పేర్కొన్నారు. తదుపరి వారు వేసుకున్న బట్టలు, కత్తి, ఇనుప బద్దలను, మంగమూరు ఒంగోలు రహదారి లోని ముళ్ళ పొదలో దాచిపెట్టి మోటార్ సైకిల్ పై గుంటూరు వైపు పారిపోయినట్టు తెలిపారు. అశోక్ సతీమణి దేవరపల్లి వినీల ఫిర్యాదు మేరకు ఎస్ఐ అజయ్ బాబు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పిల్లి అశోకు తనతో స్నేహంగా ఉంటూ ముద్దాయి అల్లడి చందు ఇంటికి వెళ్లే క్రమంలో అతని చెల్లెలు తో పరిచయం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. దీనిపై పలుమార్లు అశోకుని చందు మందలించారన్నారు. అతనిలో ఎలాంటి మార్పు రాకపోగా చెల్లెలు పట్ల బయట అసభ్యకరంగా మాట్లాడడంతో చందు మిగిలిన మిత్ర బృందంతో కలిసి ఈ హత్యకు పాల్పడినట్టు పేర్కొన్నారు. గతంలో రెండుసార్లు అశోకు పై చందు చంపడానికి ప్రయత్నించినట్టు తెలిపారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు పర్యవేక్షణలో ఒంగోలు డిఎస్పి రాయిపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం శేషగిరిరావు నేతృత్వంలో సంత నూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు వారి సిబ్బంది బృందాలుగా ఏర్పడి కేసును ఛేదించి ముద్దాయిలను అరెస్ట్ చేశారు. సీసీటీవీ, ఫూట్ జే, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి ముద్దాయిలను గాలించి అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసును చేదించిన ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శేషగిరిరావు, సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వి. అజయ్ బాబు, సంతనూతలపాడు పోలీస్ సిబ్బంది ప్రసాదు, ఉదయ్ కుమార్, రాజు, పవన్, మాధవ్, నారాయణరెడ్డి, శేషగిరి, సాంబ, సురేష్ లను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- నాణ్యమైన వసతులు, విద్యార్థుల సంక్షేమం మెరుగైన అవకాశాలపై పరిశీలన

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బి. లావణ్య వేణి సోమవారం ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా పలు సంక్షేమ సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మద్దిపాడు మండలం యదుగుండ్లపాడు గ్రామంలో ఖిప్రధాన్ మంత్రి ఆదర్శ గ్రామ యోజనఖి కింద చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి నాణ్యతతో పాటు ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరేలా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఒంగోలు భాగ్యనగర్‌లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల వసతి గృహాలు-ıı, ıııలను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడి వసతి, భోజనం, తాగునీరు, పరిశుభ్రత, భద్రత వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాభ్యాసం కొనసాగించేలా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పిస్తూ నర్సింగ్ విద్యార్థినులతో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేకంగా చర్చించారు. భోజనశాల, వంటగది, స్టోర్‌రూమ్, వాషింగ్ ఏరియా తదితర విభాగాలను పరిశీలించి ఆహార నాణ్యతను తనిఖీ చేసిన డైరెక్టర్ పరిశుభ్రత, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. లక్ష్మానాయక్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి రబియా, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు శిరీష, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## సింగరకొండలో ఘనంగా గిరి ప్రదక్షిణ

- హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమం

**అద్దంకి, జూన్ 29, ప్రభాతవార్త :**



ఏరువాక పౌర్ణమి సందర్భంగా హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో సింగరకొండలో గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ధాన్యలక్ష్మి గుప్పెడు ధాన్యం కార్యక్రమంలో భాగంగా ఆధ్యాత్మిక మహిళా బృందం ఉదయం ఆరు గంటల నుండి ఏడు గంటల వరకు సింగరకొండ చుట్టూ ఆధ్యాత్మిక బృందం గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మన్నం త్రిమూర్తులు అందించిన రావి, వేప, మొక్కల కుండీలను వాహనంలో ఊరేగింపుతో కొండపైన లక్ష్మీ నరసింహ స్వామి దగ్గర పూజలు నిర్వహించి, కొండమీద ఆధ్యాత్మిక మహిళ బృందం చేత మొక్కను నాటించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో వాహనంలో దేవత వృక్షాల ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలచింది. ధాన్య లక్ష్మి వ్రతం చేసిన ధాన్యాన్ని గుప్పెడు ధాన్యం రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం 99 అడుగుల అభయాంజనేయస్వామి వద్ద నుండి ప్రారంభమైయి, సింగరకొండ పైకి వెళ్ళె మెట్ల మార్గం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో 500మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ స్టేట్ కోఆర్డినేటర్ సంధి రెడ్డి కొండలరావు, మహిళా విభాగం కోఆర్డినేటర్ వేమూరి రమా సుందరి, లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ చైర్మన్ గుంజి శ్రీనివాసరావు, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు, నాగినేని రామకృష్ణ, పొదిలి స్వామి, గ్రంధి నాగరాజ కుమారి, ఊటుకూరి అన్నపూర్ణ,, ఈవో మద్దినేని శ్రీనివాసరావు, ఎఱ వెంకట కృష్ణ, నాగేశ్వరరావు, రామాంజనేయులు, రామకోటేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఏరువాక పౌర్ణమి సందర్బంగా లక్షతమలపాకుల పూజ

**అద్దంకి, జూన్ 29, ప్రభాతవార్త :**



శింగరకొండ క్షేత్రంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారికి జ్యేష్ఠ పూర్ణిమ (ఏరువాక పూర్ణిమ) సందర్బంగా లక్ష తమలపాకుల పూజ, విశేష అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలకమండలి అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకరరావు ధర్మపత్ని కాళీ ప్రసన్న, దంపతులు లక్ష తమలపాకుల పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వేదపండితుల సమక్షంలో నిర్వహించి, భక్తులకు తీర్ధ ప్రసాదాలు, అందజేశారు.

## కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో ఏరువాక వేడుకలు

**అద్దంకి, జూన్ 29, ప్రభాతవార్త :**



తెలుగు రైతాంగ సంస్కృతికి ప్రతీకగా నిలిచే ఏరువాక పౌర్ణమి వేడుకలు కాకతీయ సేవాసమితి, ఆధ్వర్యంలో సోమవారం కాకాని పాలెం సచివాలయం ప్రక్కన ఉన్న పొలంలో ఘనంగా నిర్వహించారు.సమితి అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, కార్యదర్శి కొమ్మినేని వెంకటరావు, కోశాధికారి తేలప్రోలు శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో సంప్రదాయబద్ధంగా ఎద్దులకు, నాగలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎద్దులను పసుపు, కుంకుమలతో అలంకరించి వృషభరాజులకు పూజలు సమర్పించారు. ఏరువాక సాగిస్తూ దుక్కి దున్ని నూతన వ్యవసాయ సంవత్సరానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ వాణీ ప్రసాదరావు మాట్లాడుతూ, భారతీయ వ్యవసాయ సంప్రదాయంలో ప్రకృతిని, భూమిని, పశువులను దైవస్వరూపాలుగా భావించి ఆరాధించడం గొప్ప సంస్కృతి అని అన్నారు. ఏరువాక పౌర్ణమి రైతు జీవితానికి స్ఫూర్తినిచ్చే పండుగ అని, ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న కాకతీయ సేవాసమితి వారిని ఆయన అభినందించారు. ఈ వేడుకల్లో పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, నరిశెట్టి హనుమంతరావు, కోటేశ్వరరావు, నర్రా సతీష్, ఖాసిం, దిద్దు కృష్ణ, జాగర్లమూడి సతీష్, రంకెల సూరయ్య తమ ఎద్దులతో పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే చప్పిడి వీరయ్య, సందిరెడ్డి రమేష్, మలాది శ్రీనివాసరావు, గూడా లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొని ఏరువాక పండుగ విశిష్టతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా రైతులు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ప్రకృతి దేవతను ప్రార్థించారు. అనంతరం ఏరువాకలో పాల్గొన్న రైతులను సత్కరించారు.

## రిత్విక్ మృతి కారకులను కఠినంగా శిక్షించాలి

**అద్దంకి, జూన్ 29, ప్రభాతవార్త :**



కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం లింగాల మండలంలో పత్నాతల గ్రామవాసి రామచారి నాలుగు సంవత్సరముల కుమార్తె రిత్విక్ ను అమానుషంగా నీళ్ల రమ్ములో ముంచి మరణానికి కారకులైన వెంకటరామిరెడ్డి భార్య ను కఠినంగా శిక్షించాలని ఇరు కుటుంబాల మధ్య ఉన్న తగాదాలు ఈ చిన్నారిని బలి కొన్నదని, ఈ విషయం గత మూడు సంవత్సరాలు నుంచి పోలీసులకి తెలియపరచినప్పటికీ సరైన చర్యలు తీసుకోక పోవటం వలన ఆ చిన్నారి మరణానికి కారణం అయ్యిందని, రాజకీయ పలుకుబడితో కేసును నీరు గారిచే ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ చర్య ముమ్మాటికీ దురాహంకార చర్యని భావిస్తున్నాం అని సంఘ నేతలు పేర్కొన్నారు. చట్టపరంగా దోషులను శిక్షించాలి, వారికి శిక్ష పడే వరకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోం మంత్రి అనితలను ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం తరపున కోరుతున్నామని జిల్లా అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి అన్నారు. ముందుగా రిత్విక చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్ను పల్లి శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి కుందుర్తి సీతారామాంజనేయులు, అద్దంకి అధ్యక్షులు పొన్న పల్లి బ్రహ్మానందం, ఏలూరు వీర బ్రహ్మాచారి, చోడ వెంకట సుబ్బారావు, ఉద్యోగ సంఘ నాయకులుచింతలపూడి వీరాచారి, జిల్లా యూత్ అధ్యక్షులు తుపాటిజనార్ధన చారి, తొగర చీటీ కొండా చారి, బొగ్గవరపు పవన్, సంఘీయులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంను పరిశీలించిన అధికారుల బృందం

**సంతనూతలపాడు(మద్దిపాడు), జూన్ 29, ప్రభాతవార్త**



మద్దిపాడు కేంద్రంలోని ముస్లిం బజార్లో గత ఎంతో కాలం నుండి సైడు కాలువల్లో నీరు దిగువకు పోకుండా రహదారిపై ప్రవహిస్తుంది. దీనిపై స్థానికులు, అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇందు నిమిత్తం ప్రత్యేక చర్యలు కొరకు సోమవారం నాడు మద్దిపాడు ఎంపీడీవో డీఎస్వీ ప్రసాద్, స్పెషల్ ఆఫీసర్ స్వర్ణలత అధికారులు బృందం, సచివాలయం సిబ్బంది పరిశీలించారు. సైడు కాలువలు క్రమబద్ధీకరణకు చర్యలకు తగు నిర్ణయాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ బాబు, మద్దిపాడు పంచాయతీ అభివృద్ధి అధికారి షేక్ నూరుల్లా, స్థానికులు పాల్గొన్నారు.

## అన్నంగి ఆర్వో ప్లాంట్‌ను పరిశీలించిన ఎంపీడీవో ప్రసాద్

**సంతనూతలపాడు(మద్దిపాడు), జూన్ 29, ప్రభాతవార్త**



సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు మరమ్మత్తులకు గురైన మద్దిపాడు మండలం అన్నంగి ఆర్వో ప్లాంటును గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో డీఎస్వీ ప్రసాద్, పలువురు అధికారులు సోమవారం పరిశీలించారు. ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు లోనై ప్రజలు, తాగునీటి పట్ల ఇబ్బందులు పడుతుంటే గ్రామస్తులు ఇటీవల ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌ను కలిసి విన్నవించి వినతిపత్రం అందజేశారు. దీనిపై చెడిపోయిన ఆర్వో వాటర్ ప్లాంట్ మరమ్మతులకు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ప్రసాద్‌ను ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఆదేశించారు. ఇందులో భాగంగా మరమ్మతు లకు నోచుకున్న ఆర్వో వాటర్ ప్లాంట్‌ను అధికారులు బృందం పరిశీలించి వాటి మరమ్మత్తులకు ఎస్టిమేట్‌ను సిద్ధం చేశారు. ఆయా నివేదికను ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు ఎంపీడీవో ప్రసాద్ అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్‌తో పాటు పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పి.రవిబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ బాబు, అన్నంగి పంచాయతీ అభివృద్ధి అధికారి సాగర్, గ్రామ నాయకులు రావిపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కేవీకేలో ఏరువాక పౌర్ణమి వేడుకలు

**దర్శి, జూన్ 29, ప్రభాతవార్త**



దర్శిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కేవీకే సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ జి.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దర్శి పరిసర ప్రాంతాలకు చెందిన వివిధ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రైతులు సంప్రదాయ పద్దతిలో ఎద్దులకు పూజలు నిర్వహించి, వ్యవసాయ పనిముట్లను పూజించి ఖరీఫ్ వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం శాస్త్రవేత్తలు ఖరీఫ్ పంటల శాస్త్రీయ సాగు, సమతుల్య ఎరువుల వినియోగం, నేల ఆరోగ్య పరిరక్షణ, విత్తన శుద్ధి, నీటి యాజమాన్యం, సమీకృత చీడపీడల యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.రమేష్ మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి రైతుల వ్యవసాయ సాంస్కృతికి ప్రతీక అని, శాస్త్రీయ వ్యవసాయ పద్దతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు, సాంకేతిక, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

## మంచినీటి పైపులైన్ ఏర్పాటు : చైర్మన్ నారపుశెట్టి

**దర్శి, జూన్ 29, ప్రభాతవార్త**



దర్శి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో సోమవారం పర్యటించిన మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పడమటి బజార్‌లో మంచినీటి పైపులను ఏర్పాటు చేశారు. అనంతరం మహిళల తో మాట్లాడి ఇబ్బందులను తెలుసుకు న్నారు. మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటు చేసినందుకు చైర్మన్ పిచ్చయ్యకు ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తలారి కోటయ్య, నక్క రంగా,శ్రీను,రామగిరి పలువురు వార్డు నాయకులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు ఏరువాక పున్నమి శుభాకాంక్షలు: గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, జూన్ 29, ప్రభాతవార్త**



భూమాతను, పశుసంపదను ఆరాధిస్తూ ప్రకృతితో మనిషికున్న అనుబంధాన్ని చాటి చెప్పే వ్యవసాయ పండుగ ఏరువాక పున్నమి, ఏటా జేష్ట శుద్ధ పౌర్ణమి నాడు రైతులంతా ఆనందోత్సాహాల మధ్య నేల తల్లికి ప్రణమిల్లి కొత్త సాగుకు శ్రీకారం చుట్టడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా యావత్ రైతాంగానికి శుభాకాంక్షలు తెలిపిన దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల లోగిళ్ల పంటలు, సిరిసంపదలతో తులతూగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికే తొలి విడత పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి రైతాంగం పట్ల మా కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చాటుకుంది. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది.

## మహానేత వైఎస్సార్ 77వ జయంతి పోస్టర్‌ను ఆవిష్కరించిన వైఎస్ షర్మిల

**దర్శి, జూన్ 29, ప్రభాతవార్త**



మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి సందర్భంగా రాష్ట్ర అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్, దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి కైపు వెంకట కృష్ణారెడ్డి రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి హైదరాబాద్‌లోని లోటస్ పాండ్ నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్, దర్శి నియోజకవర్గం ఇన్‌చార్జి కైపు వెంకటకృష్ణారెడ్డి, ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి సందర్భంగా కేకేసీ తరుపున ప్రత్యేకంగా రూపొందించిన ఈ పోస్టర్‌ను రాష్ట్ర వ్యాప్తంగా కేకేసీ రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ మండల కమిటీలు విస్తృతంగా పంపిణీ చేసి, మహానేత ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర చైర్మన్ కైపు వెంకటకృష్ణారెడ్డి కోరారు.

## మక్కెన ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం

**చీమకుర్తి, ప్రభాతవార్త**



పేద విద్యార్థుల కోసం మక్కెన మరియా రోజీ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని బండ్ల మూడి స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ భాస్కర శాస్త్రి కొని ఆడారు. చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి హనుమంతరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో భాస్కరశాస్త్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తన తల్లి పేరుతో ఫౌండేషన్ పెట్టి పేద విద్యార్థులకు ఫౌండేషన్ చైర్మన్ మక్కెన థామస్ అండగా నిలవడం అభినందనీయమని అన్నారు. ఫౌండేషన్ చైర్మన్ మక్కెన థామస్ మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యా సేవకు కట్టుబడి నోటు పుస్తకాల పంపిణీ ఒక ఉద్యమంలా నిర్వహిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత బ్యాంకు అధికారి వై. విజయకుమార్, న్యాయవాది డాక్టర్ నూకతోటి రవికుమార్ లు చిన్నారులకు విద్య ప్రాధాన్యత గురించి వివరించారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు టి.తిరుపతి రెడ్డి, బి.ఆంజనేయులు, జి.హైమవతి, బి.మారుతీ బాబు పాల్గొన్నారు.

## జ్యోతి వేణు సేవలు అభినందనీయం

**చీమకుర్తి, జూన్ 29, ప్రభాతవార్త**



విద్యాభివృద్ధి కోసం జ్యోతి వేణు చేస్తున్న సేవలు అభినందనీయమని చీమకుర్తి మండల ఎంఈఓ లు నరసింహారావు, శివాజీ పేర్కొన్నారు. చీమకుర్తి మండలం గాడిపర్తివారిపాలెం గ్రామంలోని రంగసాయిపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె స్వర్ణ శ్రీ గారి అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో జ్యోతి వేణు అమ్మ జ్యోతి వెంకట రత్నం గ్రామ మహిళా సమైక్య అధ్యక్షులు చేతుల మీదుగా విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు గమిని ప్రసాద్, జిల్లా పరిషత్ హై స్కూల్ పల్లామల్లి కాంప్లెక్స్ చైర్మన్ జి ఎస్ ఆర్ సాయి, స్కూల్ ఉపాధ్యాయులు టి.వెంకటరామిరెడ్డి, పి.మాధవి, దుర్గా ప్రసాద్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జులై 2న జూనియర్ పురుషుల హాకీ జట్టు ఎంపిక

**సంతనూతలపాడు, జూన్ 29, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జులై 2న ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైనంపాడులో జూనియర్ పురుషుల హాకీ జట్టు ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ రమణారెడ్డి, ఏ.సుందరరామిరెడ్డిలు సోమవారం నాడు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ 10వ తరగతి మార్కులు జాబితా ఆధార్ కార్డు, జనన ధృవీకరణ పత్రం(బర్త్ సర్టిఫికేట్)తో ఉదయం 9గంటలకు హాజరు కావాలని వారు కోరారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు 01-01-2007 తర్వాత జన్మించి ఉండాలని వారు పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ తిరుమలశెట్టి రవికుమార్ నంబరు 9951578357ను సంప్రదించాలని తెలిపారు.

**ఇంటిపేరు మార్పు**

హుస్సేన్‌సాహెబ్(పాతపేరు)తండ్రి పెద్ద ఖాశింపీరా కుమారుడైన నేను ఇంటినెంబర్ 2-175లో నివసిస్తున్నాను. తమ్మలచెరువు గ్రామం, తర్లుపాడు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పిన్: 523371, భారత దేశం. హుస్సేన్ సాహెబ్ అనునేను నా ఇంటి పేరును హుస్సేన్ సాహెబ్ సయ్యద్‌గా మార్చు కున్నాను.ఇప్పటినుండి నా(కొత్తపేరు) హుస్సేన్ సాహెబ్ సయ్యద్, తండ్రిపేరు పెద్ద ఖాశిం పీరాగా పిలవబడుతుంది.

**CHANGE OF SURNAME**

HUSSAIN SAHEB(old name) S/o pedda kasim peera. H.No 2-175 Thummacheruvu, Tarlupadu man dal, Prakasam District, Andhra pradesh, 5233371,India, Hence I have changed my surname to HUSSAIN SAHEB SYED (new)na me. Herearter my name is known as HUSSAIN SAHEB SYED(new) name s/o pedda kasim peera.

